

# క్షంతవ్యులు?

మా హనుమంతరావ్

కిటికీ దగ్గరకు వచ్చి క్రిందకు చూశాను. క్రింద అత్తయ్య ఎవరితోనో చేతులు త్రిప్పుతూ మాట్లాడుతోంది. ఆవిడ కట్టుకున్న ముదురు ఎరుపు రంగు చీరె, పెద్ద అంచుది దీప కాంతిలో మరింత మెరిసి పోతున్నది. అసలు అత్తయ్యకు ముదురు రంగులంటే ఎందుకంతిష్టమో నాకు పాలు పోకుండా ఉంది. ఆవిడ మనస్తత్వమే అంత! నన్ను భీమశంకరానికి ఇచ్చి పెళ్ళి చెయ్యాలని ఎంతో ప్రయత్నించింది. తనకు నచ్చిన సంబంధం నాకు నచ్చ లేదంటే ఎంత గొడవ చేసింది. ఆవిషయాలు గుర్తుకు రాగానే నా మనస్సు వికలమై పోయింది. గాఢంగా నిట్టూర్చి నా దృష్టిని అత్తయ్య మీద నుండి తొలగించాను. అంతలో గుప్పుమని లైట్లు వెలిగాయి. పెళ్ళి పందిరి మొత్తం దేదీప్యమానంగా ప్రకాశించింది. రంగు రంగు దీపాలు ప్రహరీ గోడకు పెట్టారు.

పెళ్ళి! ఎవరిది? నాకే సిగ్గనిపించింది. గబగబా గదిలోకి వెళ్ళాను. అద్దంలో నా ప్రతిబింబం!

"ఓ .... సునందా.... నీ పెళ్ళి ...." అని ఎవరో అన్నట్లయింది. నా చెక్కిళ్ళు రాగరంజిత మయినాయి.

క్రింద నుండి ఇంగ్లీష్ మ్యూజిక్ సన్నగా వినబడుతోంది.

రాజశేఖరం! ఎంత మంచిపేరు! రాజశేఖరం నా కళ్ళల్లో మెదలగానే నా మనస్సు జల్లు

ముంది ! అతన్ని చూసింది కొద్ది నిమిషాలు... ఆ రోజు .... బెజవాడ ప్లాట్‌ఫారం మీద .... మెర్క్యురీ దీపాల వెలుగులో -- చూడడం తటస్థించింది. మంచి పొడగరి. తగ్గట్టు లావు. టెర్లిన్ షర్టు, షార్కు స్కిన్ ఫాంట్ వేసుకున్నాడు. విశాల వక్షస్థలం. పొడవైన చేతులు. వంకీలు తిరిగిన జుత్తు. మనుష్యులను మరింత ఆకర్షించే మందహాసం !

హైదరాబాదులో — కంపెనీలో ఉద్యోగం.

ఇక నేను రాజశేఖరం నీడలో జీవించాలి !

హఠాత్తుగా నా ఆలోచనలకు అంతరాయం కలిగింది.

నాన్నగారికి దూరమై పోవాలి. నా గుండెలు బలహీనంగా కొట్టుకుంటున్నాయి. నా నయనాలు అశ్రు సిక్తాలయినాయి.

అమ్మ... అసలు ఎలా ఉంటుందో తెలియదు. ఉగ్గు పాలు పోసే రోజులలోనే అమ్మ కన్ను మూసింది. అప్పటి నుండి ఇంటికి రెప్పలా నాన్న కాపాడుకుంటూ వచ్చారు.

"నాన్న —"

అంతలో తలుపు చప్పుడయింది. మెల్లిగా తలుపు తీశాను. "నాన్నా" "ఇంకా నిద్ర పోలేదమ్మా —" మృదువుగా నాన్న కంఠం పలికింది. వాత్సల్య పూర్వకంగానాకేసి చూశారు.

"లేదు నాన్నా — నిద్ర రావడం లేదు --"

"తెలుసమ్మా .... తెలుసు ...." ఒక చిన్న హాసం చేశారు.

ఆయన మొహం ఉదాసీనంగా ఉంది. "చూడమ్మా.. నిన్ను చిన్నప్పటి నుండి ఎంతో గారాబంగా పెంచాను. ఏది కావాలన్నా తెచ్చి ఇచ్చాను—" మనసులో ఏదో మథనపడుతున్నారు.

"అవన్నీ ఇప్పుడెందుకు నాన్నా —" అంటూ సంభాషణ త్రుంచడానికి ప్రయత్నించాను. కాని నాన్న తన ధోరణి మానలేదు.

"చూడు తల్లీ .... రేపు నువ్వు ఒక క్రొత్త ఇంటికి వెళ్ళబోతున్నావు... .... ఇదే నీ ఇల్లు రేపటి నుంచి..... ఈ ఇంటితో ఋణం తీరి పోయింది"

"నాన్నా —"

"నన్ను అడ్డగించకమ్మా.... నీ భర్త కనుసన్నలలో నువ్వు మెలగాలి. 'నా కూతురిలా, మన వంశ గౌరవానికి ఎటువంటి భంగము కలగనీయకుండగా గుట్టుగా కాపురం చెయ్యాలి.

"నాన్నా నేను ఎప్పుడూ ఎవరికీ, కష్టం కలిగించే పనులు చెయ్యను నాన్నా ." నా పెదవులు వణుకుతున్నాయి.

"చాలు. తల్లీ.... చాలు. ఈ జీవితానికి చాలు. కేవలం క్షణికోద్రేకాలకు లొంగిపోయి సంసారాన్ని —"

"నాన్నా —" ఆయన మాటలకు అడ్డు వస్తూ అన్నాను.

"నీది తెలిసీ తెలియని వయస్సు.. ఇంక నీ భర్త అయినా తండ్రైనా, హితుడైనా ఆ రాజశేఖరం ఒక్కడే తల్లీ.... ఇక నువ్వీ ఇల్లును మర్చిపోవాలి....."

"నాన్నా —"

"నీకు తండ్రిగా ఎటువంటి లోపం చెయ్యలేదు. కాని నీ అమ్మ .... బ్రతికుంటే —" అమ్మ తాలూకు విషయాలు గుర్తుకు రాగానే నాన్న గొంతుక గాద్గదిక మయింది.

"నాకిప్పుడు లోటేముంది నాన్నా —"

"నాకు తెలుసు .... నువ్వు అలా అంటావని... కానీ.... మీ అమ్మే ఉంటే ... నిన్ను మరింత వివేకవంతురాలిగా, సంస్కార వంతురాలిగా తీర్చి దిద్ది ఉండేది. కాని మనం చాలా దురదృష్టవంతులం —"

"నాన్నా ఎందుకు మీరిలా ఉదాసీనంగా మాట్లాడుతారు —"

"లేదు... తల్లీ లేదు:... ఇవి ఆనందాశ్రువులు.... మీ అమ్మ ఇప్పుడుంటే ఎంత సంతోష పడేదో ఊహిస్తున్నాను..... రాజశేఖరం నీకు అన్ని విధాల తగిన యోగ్యుడు —"

నాకు అప్రయత్నంగా ఆవలింత వచ్చింది.

"నిద్ర పో తల్లీ...... నిద్ర పో...., రేపు ఈ పాటికి నువ్వు శ్రీమతి రాజశేఖరంలా మారిపోతావు —"

"నాన్నా....." అంటూ నాన్నగారి పాదాలకు నమస్కరించాను.

* * *

బాజా భజంత్రీలు బిగ్గరగా వినబడుతున్నాయి. పెళ్ళి పందిరి విద్యుత్ దీపాల కంతితో మరింత మెరిసి పోతున్నది. పెళ్ళి పురోహితులు మంత్రాలు చదువుతున్నారు. మాంగల్యపుఅక్షింతలుపట్టి వెనక్కి చూశాను. నా నయనాలు అశ్రుసిక్తాలయినాయి. నా వీపు మీద ఎవరో చెయ్యివేసినట్లయింది. వెనక్కు తిరిగాను. రంగనాథం ! బాల్య స్నేహితుడు ?

"ఓ . రంగా. . ఏరా. . ఎప్పుడు వచ్చావు. . ."

"ఏమిటి మధూ . ఆ కన్నీరు. . ఆడ పిల్లలు కన్నతండ్రులు ఏదో రోజు ఈ బాధ పడక తప్పదుగా—"

"లేదు భాయ్. . అవి ఆనంద భాష్పాలు—"

ఇద్దరం పెళ్ళి పందిరికి కొంచం దూరంగా వచ్చాము.

"నీకేం రోయిరా. . ఉన్న ఒక్కగా నొక్క కూతురుకు సలక్షణమైన సంబంధం చేశావు —" అన్నాడు తిరిగి.

పెళ్ళికుమారుడి వివరాలు చెప్పడం ప్రారంభించాను.

"అబ్బాయి— కంపెనీలో జనరల్ మేనేజర్. . పెద్ద ఆస్తిపరులు కారుగానీ మర్యాదస్తులు, . . తండ్రి లేడు.. తల్లి ఉంది ఒక్కగా నొక్క కొడుకు. అతి గారాబంగా పెరిగాడుట ?"

"అయితే చాలా మంచి సంబంధం మధూ. . . మీ అమ్మాయి, అల్లుడు తరుచు ఇక్కడకు రావడానికి వీలుంటుంది. ఇంతకీ కట్నం ఎంత ?—"

"వాళ్ళు అడగలేదు బ్రదర్. . మీ అమ్మాయే మాకు కట్నం అన్నారు. . పైగా నేను ఇస్తానంటే మీ అమ్మాయికే పెట్టుకోండి మాకేమీ ఇవ్వనక్కర లేదన్నారు—" నా కళ్ళు గర్వంతో మెరిశాయి.

"మాధయ్యా. . నువ్విక్కడున్నావా. . నీ కోసం వెతకలేక చచ్చాననుకో. . ఏదీ ఈ చెక్కుమీద సంతకం పెట్టు. . . అర్జంటుగా డబ్బు కావాలి—" అంటూ చెక్కు బుక్కు ఇచ్చాడు భీమశంకరం. నేను [illegible]ంగా సంతకం చేశాను.

* * *

అందరూ వెళ్ళిపోయారు. [illegible] ఇల్లంతా ఖాళీగా ఉంది. నేను ఒంటరిగా మిగిలిపోయాను. అందరూ వెళ్ళి పోయారు.

నా జీవితం చాలా ఒంటరిగా మిగిలిపోయింది.

చిన్నప్పుడే, చదువుకోసం, తరువాత ఉద్యోగ నిమిత్తం, అమ్మా, నాన్నాలకు దూరమై పోయాను. వాళ్ళకిష్టమయిన సరళను పెళ్ళి చేసుకున్న తరువాత వాళ్ళు నాకు మరింత దూరమై పోయారు: కాని నేను దురదృష్టవంతుణ్ణి. అందుకే సరళను దక్కించుకోలేకపోయాను. సునందను నాకు అప్పగించి కన్నుమూసింది సరళ. వర్ధనమ్మ చేతులలో పెరిగి, నా ప్రేమతో పెరిగింది సునంద. "అన్నయ్యా మా అబ్బాయి భీమశంకరాన్ని పెంచుకో—అంటూ పోరు పెట్టింది వర్ధనమ్మ.

నేను అంగీకరించలేదు. అందుకే [illegible] వచ్చింది.

"భావే.. భావ. , ." అంటూనా తన కొడుకు భీమశంకరాన్ని సునందకు దగ్గర చెయ్యడానికి ప్రయత్నించింది.

[illegible] ఒకసారి అన్నాను—

"అది కాదమ్మా. . [illegible] పెట్టడం నా కిష్టంలేదు. . అది పెరగాలి. . చదువుకోవాలి. మీ భీమశంకరం నచ్చాలి—" నా మాటలు పూర్తి కాలేదు. . వెళ్ళి పోయింది వర్ధనమ్మ.

అప్పటి నుంచి కొంచం పెడసరంగానే ఉండేది.

బాల్యంలోనే [illegible], కొడుకుల్లో నా పంచన పెరిగిన ఆమె పట్ల నా కెటువంటి ద్వేష భావం లేదు. కారణం ఆమె పట్ల అసూయాపరురాలు.

భీమశంకరం బి. ఏ. [illegible] ప్రారంభించాడు.

నా చిట్టి తల్లి బి. ఏ. ప్యాస్ అయింది.

నేను సంబంధాలు చూడడం ప్రారంభించాను.

ముందుగా అంగీకరించక పోయినా, నా గుండె జబ్బు గురించి [illegible] పెళ్ళికి ఇష్టపడింది సునంద.

నా చిట్టి తల్లి, [illegible] తల్లి.

అందుకనే మంగమ్మగారు అంది.

"మీ అమ్మాయే మాకు కట్నం అన్నయ్యగారూ. మీరు ఏమీ ఇవ్వనక్కరలేదూ" అంటూ పది వేల రూపాయల నగలు పెట్టారు. నేను అప్పుడే అన్నాను.

"నా ఆస్తి మొత్తం అమ్మాయి పేర రాస్తాను—"

"ఇప్పుడేం తొందర లేదులెండి—" అంది మంగమ్మగారు.

కాని [illegible] వర్ధనమ్మ దూరంగా [illegible] తిట్టడం నాకు వినబడింది.

అందరూ వెళ్ళిపోయారు. నేను మిగిలిపోయాను.

రైల్లు స్టేషనులో రాజశేఖరం అన్నమాటలు గుర్తుకు వచ్చాయి.

"క్షేమం ఇప్పుడు వెళ్ళినా. . ప్రతి రెండు నెలల కొకసారి సెలవల్లో వస్తూ ఉంటాము—"

"మంగమ్మగారు కూడా మంచిది— వస్తూనే... వాళ్ళు వస్తారు—" అనుకున్నాను. మనస్సులో గొణుక్కున్నాను.

వర్ధనమ్మ పురాణానికి వెళ్ళింది. భీమశంకరం సినిమాకు వెళ్ళాడు. నే నెక్కడికీ వెళ్ళలేను. . . నేను ఒంటరివాణ్ణి !

* * *

# క్షంతవ్యులు

మళ్ళీ ఇంకోసారి ఉత్తరాన్ని చదివాను. నాకు వళ్ళు మండి పోయింది. అంతలో అన్నయ్య పిలుపు వినబడింది. నాకు అగ్గిపై గుగ్గిలం వేసినట్లయింది. తన ఆస్తి నా కివ్వడు గానీ, మా సేవలు కావాలి. . ఇంకా నేను స్వార్థ పరురాలినిట !

''వర్ధనం వట్టి అసూయాపరురాలు. .'' అని అన్నయ్య ఎన్నిసార్లో అన్నాడు. భరించాను. అసలు, ఇలాంటి సూటిపోటి మాటల నెన్నో భరించాను.. నాకేం అసూయుంది ? నాకేం లేదు. చిన్నప్పుడే నాకు రెండో పెళ్ళి చేశారు. ఆ మహారాజు బిడ్డని నాకు అప్పగించి కన్నుమూశారు. అప్పుడే అన్నగారి పంచలో చేరాను. వదిన సునందను అప్పగించి కన్ను మూసింది. ''సునంద కూడా అన్నయ్యకు దక్కకపోతే —'' అనేటువంటి క్రౌర్యమైన ఆలోచన నేనెప్పుడు చెయ్యలేదు. సునంద మాత్రం నా కోడలు కావాలని కోరుకున్నాను. అది స్వార్థమా ? అసూయా ?

ఆ మాత్రపు అర్హత నాకు లేదా ? వాడు తెలివి లేని వాడు, పెద్ద అందగాడు కాకపోవచ్చు. కాని ''మంచి మనిషి .....'' ఈ పాటి అర్హతలు కూడా వాడికి లేవంటే నేనెలా ఒప్పుకోను.

''ఏమే సునందా బావను పెళ్లి చేసుకుంటావే'' అంటే పకపకా నవ్వేది, సునంద. శృతికలిపేవాడు అన్నయ్య. అలాగే మమ్మల్ని లోకువ చేశాడు. లోకానికి చులకన చేశాడు.

రాజశేఖరం సంబంధం ఖాయం అవడంతో నా కళ్ళ నీళ్ళు తుడవడానికి, భీమశంకరానికి కూడా మంచి సంబంధం చేద్దాం అన్నాడు. కాని ఆస్తి ఇస్తానని ఒక్క మాట అనలేదు. చిన్నప్పటి నుండి సాకాను. పెద్ద చేశాను. ఆశలు పెంచుకున్నాను. అది నా ఆశలు వమ్ము చేసింది. నాకు అసూయ ఉండదూ. . . కోపం రగులుకోదూ—

. నేను అన్ని కడుపులో పెట్టుకొని భరించాను. లోకానికి మేము చులకనై పోయాము. కారణం డబ్బు !

వాళ్ళకు ఆస్తి మొత్తం కట్ట బెట్టాలని అన్నయ్య ప్రయత్నిస్తున్నాడని నేను గమనించక పోలేదు.

అందుకే నా ప్రయత్నాలు నేను ప్రారంభించాను.

నా ఆలోచనల నుండి తేరుకోక మునుపే అన్నయ్య పిలుపు వినబడుతోంది. ఉత్తరాన్ని డ్రాయర్‌లో పడేసి ఆయన గదిలోకి వెళ్ళాను.

''వర్ధనం.... అమ్మాయి దగ్గర నుండి ఉత్తరాలు ఏమైనా వచ్చాయా—'' అన్నాడు మూలుగుతూ.

''లేదనయ్యా. . అయినా. . మనం దానికి గుర్తుంటామా ? మొన్న సూర్యానికి హైద్రాబాదులో కనబడ్డారుట. . అదేమిటో హానిమూన్‌ట. త్వరలో కాశ్మీర్ వెళ్తారుట'' అన్నాను బలహీనంగా.

''వెళ్ళనీ. . వర్ధనం. . వాళ్ళనైనా సుఖపడనీ—'' అంటూ తిరిగి శుష్కహాసం చేశాడు. తరువాత మూలిగాడు.

''అన్నయ్యా. . మీరలా దిగులు పడితే లాభం లేదు. డాక్టర్‌గారు విశ్రాంతి తీసుకోమన్నారు.''

''నాకేం విశ్రాంతి వర్ధనం. . అమ్మాయిని, అల్లుడ్ని చూసి ఆరు నెలలయింది. . ఒక్కసారి రమ్మని రాయాలి—''

''ఇప్పటికి ఎన్నో ఉత్తరాలు రాశాం. . వాళ్ళు జవాబైనా ఇచ్చారా ?—'' అన్నాను ఉక్రోషంగా.

అన్నయ్య ఒకసారి నాకేసి చూసి కళ్ళు దించేశాడు.

''నన్నెందుకో అనుమానిస్తున్నావు అన్నయ్యా'' అని అందామనుకున్నాను. కాని నోటి దగ్గరకు వచ్చిన మాట ఆగిపోయింది. గబగబా గదిలోకి వచ్చి మళ్ళీ ఆ ఉత్తరాన్ని తిరిగి చదివాను—

మహారాజశ్రీ నాన్నగారికి నమస్కరించి వ్రాయునది. మీరు బొత్తిగా ఉత్తరాలు రాయడం మానుకున్నారు. మీ ఆరోగ్యం గురించి ఆందోళనగా ఉంది. ఎందువల్ల ఉత్తరాలు రాయడం మానివేశారో నాకు పాలుపోకుండా ఉంది. మీ అల్లుడుగారు ఆస్తికోసం వత్తిడి చేస్తున్నారు. ఒకసారి వస్తే అన్ని విషయాలు మాట్లాడుకోవచ్చును. మీ కోసం ఎదురు చూసే —మీ కుమార్తె...సునంద.

''ఎదురు చూస్తూ ఉండు. . తల్లీ. . ఎదురు చూస్తూ ఉండు'' అనుకుంటూ ఉత్తరాన్ని ముక్కలు ముక్కలుగా చేసి కిటికిలోంచి బయటకు పారేశాను.

అంతలో గది గుమ్మం దగ్గిర అలికిడయింది. తోటమాలి రామయ్య నెమ్మదిగా వెళ్తున్నాడు. పిలిచాను వాడ్ని ''ఎక్కడికి వెళ్తున్నావు—?''

''అయ్యగారు చెప్పద్దన్నారండి—'' అన్నాడు వినయంగా.

''నువ్వు ఎక్కడికి వెళ్ళేది నాకు తెలుసు. ఆ ఉత్తరాన్ని నాకు ఇచ్చి వెళ్ళు. . చినబాబు పోస్టు చేస్తాడు.''


''అయ్యగారు ఎవరికి ఇవ్వద్దన్నారండి. . నన్నే స్వయంగా పోస్టు చెయ్యమన్నారు—'' అంటూ వెళ్ళిపోయాడు.

నా గుండెల్లో మంట అధిక మయింది. ''అన్నయ్య. . మీ అమ్మాయికి దొంగతనంగా ఉత్తరాలు రాస్తున్నావుకదూ. . నన్నే నమ్మటం లేదు కదూ. వాటికి మాత్రం జవాబులు నీ కందవు'' అని మనస్సులో కసితీరా అనుకున్నాను. అప్పటికి మనస్సు కొంచెం కుదుటు పడింది. గ్లాసెడు మంచినీళ్ళు త్రాగాను.

46 వ పేజీ చూడండి



'మామయ్యగారూ ! ఈ కాయితాలన్నీ పెండింగ్‌లో పెట్టమన్నారుట ! అంటే, ఎక్కడ ?'




## రాజా టాల్కమ్ పౌడరు

అందాన్ని ఇచ్చే ఉత్తమమైన టాల్కం. సున్నితమైన సువాసనతో అందరికి ఆకర్షణీయమైనది. పసిపాపల శరీరాలకు ఇది ఒక ప్రత్యేకత.

తేలికగా బట్టలు ఉతుకుటకు: రాజా బార్ సోప్
దివ్యమైన స్నానమునకు: రాజా కస్తూరి సోప్
పెద్ద స్టోర్సులన్నింటిలో దొరుకును.

మణ్యం & కంపెనీ, బెంగుళూరు



## వెన్ను విరిగే భారం



కుటుంబ నియంత్రణకు ప్లానిటాబ్

**PLANITAB**
CONTRACEPTIVE OVULES

నమ్మకము * సులభము * చౌక
మీడాక్టర్లను సంప్రదించండి లేక వివరములకు మాకు వ్రాయండి

**HIND CHEMICALS LTD., KANPUR**

ప్రముఖ కెమిస్టులందరివద్ద దొరకును.
డిస్ట్రిబ్యూటర్లు: మోహన్‌లాల్ & సన్స్,
107/109, నైనప్పనాయకన్ వీధి, మద్రాసు—3.


# గంతవ్యాలు

12 వ పేజీ తరువాయి

"ఇది తాగుతే ఏముంది సాబ్ తాగితే అ సినత్తైనది తాగాలి—'' అన్నాడు సుబానీ. అప్పటి నా ఒళ్ళు తేలిపోతున్నది. ఒక్కసారి సుబానీ క ల్లోకి చూసి జేబులోని రూపాయి నోట్లు సుబా చేతుల్లో పోశాను.

"ఇంతేనా'' అన్నట్లు చూశాడు సుబానీ.

నేను మౌనంగా రిక్షా ఎక్కాను. సుబా టున్నాడు. పచ్చిబూతులు.. నాకు వినబడడం లేదు. రిక్షా సాగింది. నా కళ్ళు మండుతున్నాయి. కా ఆ రోజు సాయంకాలం జరిగిన సంఘటన నా కళ్ళల్లో మెరుస్తోంది!

చీకటిని చీల్చుకుంటూ పోతున్నది రిక్షా. నా ఆలోచనలు వెనక్కు పోయాయి?

ఆ రోజు చార్మినార్ దగ్గిర సందులో ఉన్న మిత్రుడ్ని చూడడానికి బయలు దేరాను. సంది చివర, ఎదరాబాటున నవ్వుతున్న సుందరిని చూశాను. చూస్తూ ఉండిపోయాను. ఆ నవ్వుకు లొంగిపోయాను. ఆ నవ్వు అరనిమిషం చూడాలంటే ఆరువందలు. అరగంట అనుభవించాలంటే ఆరువేలు కావా అన్నాడు సుబానీ.

"ఆరువేలు కావాలి.. ఆరువేలు కావాలి—''

ఈ జీవితంలో ఆనందం అనుభవించాలంటే ఆరువేలు కావాలి.. పదివేలు ఇచ్చినా అంత అంద గత్తె దొరుకుతుందా? ఇప్పటివరకు చూసిన అప్సరసలు (నా భాషలో) ఒక ఎత్తు, ఈమె ఒక ఎత్తు.

"ఆరువేలు కావాలి ఆరువేలు కావాలి''

అప్పులు పెరిగిపోతున్నాయి. అసలు అప్పు దొరకడం లేదు.

రిక్షా మలుపులు తిరుగుతూ పోతున్నది.

నా జీవితం కూడా అనేక మలుపులు తిరిగింది

సౌందర్యాన్వేషణ నా ప్రధాన ఆశయం. జీవితాన్ని సంపూర్తిగా అనుభవించడం నా అభిలాష. అందుక అమ్మ అడ్డువచ్చింది. తెగించాను.

చివరికి పెళ్ళి చేసింది. ముందర "వద్దు'' అన కున్నాను.. కాని సునంద ఒక మోస్తరు అందగత్తె. నన్ను ఎక్కువ ఆకర్షించింది సునంద ఆస్తి. ఆ ఆస్తితో ఆనందాన్ని పొందవచ్చు. కాని అమ్మ ఎప్పుడూ ఆస్తి కోసం కోడల్ని అడగదు. నా కథ కోసం.. ఆ ముసలాడు మాత్రం గుండెపట్టుక బాధ పడుతున్నాడు కదా.. ఆస్తి మొత్త నా పేరున వ్రాయకూడదూ.. అందుకు తగి శాస్త్రి చేస్తున్నాను.

రిక్షా ఆగింది. రిక్షావాడికి డబ్బులిచ్చి తలుపు తట్టాను. తలుపుతీసి జారిపోతున్న నన్ను పట్టు కుంది సునంద.

* * *

అయిదు నిమిషాలు నిల్చున్నాను. గార్డు విజిల్ వూదాడు. రైలు కూతకూసింది. ధైర్యం చేసి రైలు ఎక్కాను. కాని వారు ఇంకా ఆమె కళ్ళల్లోకి చూస్తూ మాట్లాడుతున్నారు.

రైలు కదిలింది. గబగబా పెద్దపెద్ద అంగ లతో విండో దగ్గరకు వచ్చి "అసలు సంగతి చెప్పి

పోకు—” అంటూ నా చెయ్యి నొక్కి వెళ్ళిపోయారు. జేబు గుడ్డతో కన్నీళ్ళు తుడుచుకున్నాను. డబ్బును ఇంతలా ప్రేమించే మనిషి, మనుష్యుల్ని ఎందుకు ప్రేమించలేక పోతున్నాడో నాకు పాలు పోకుండా ఉంది. రైలు తెచ్చించిన వేగంతో ముందుకు పోతున్నది. నేనింకా గతంలోనే ఉన్నాను.

గతరాత్రి సంఘటన కళ్ళకు కట్టినట్టు కనబడింది.

బాగా తాగేసినట్లున్నారు. తలుపు తియ్యగానే తూలుతూ ప్రవేశించారు. ఎక్కడైనా పడిపోతారేమో అన్న భయంతో డ్రాయింగ్ రూంలోకి తీసుకు వెళ్ళాను— సిగరెట్ వెలిగించి అడిగారు హుషారుగా.

“మీ ఇంటికి వెళ్ళాలని ఉందా ?”

“నేను ఊరుకున్నాను.

“మీ నాన్న ఉత్తరం రాశాడు—” అంటూ ఒక ఉత్తరం నా కొందరికి పడేశారు — గబగబా విప్పాను.

ఉమ్మా మానందా,

నువ్వు నన్ను వదిలి వెళ్ళిన రోజు నుండి ఎదురు చూస్తున్నాను. నీ దగ్గర నుండి ఉత్తరాలు లేవు. ... గా ఉండా ఉన్నాను. కారణం ఏమిటో ... లేక నువ్వు ఉత్తరాలు రాస్తే మీ అత్తయ్య దాచి పెడుతుందా ? నా ఉత్తరాలు





ఎక్కడ
లైఫ్‌బాయ్ వున్నదో
అక్కడ ఆరోగ్యము వున్నది

హాయిగా! ఉల్లాసంగా! ఆరోగ్యంగా! వుంటారు లైఫ్‌బాయ్‌తో స్నానానంతరం. లైఫ్‌బాయ్ మురికిలోగల క్రిములను కడిగివేస్తుంది, మిమ్ములను శుభ్రంగా...హాయిగా...ఆరోగ్యంగా, వుంచుతుంది! అంతేగాక, లైఫ్‌బాయ్ పైగల కొత్త కాగితపు మూత ఎంత సొగసైనది! పట్టుకొనుటకు వాటమైన కొత్త ఆకారం గలది, మీ కోసమే నిర్మించబడింది. లైఫ్‌బాయ్ సబ్బును నేడే కొనండి!

హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి

L. 47-140 TL

## రచయితలకు విజ్ఞప్తి

తమ రచనలతో కాక విడిగా స్టాంపులు పంపే వారి రచనలు తిప్పి పంపడం సాధ్యం కాదు. ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపే అవకాశం కూడా లేదని గుర్తించ ప్రార్థన.

సం॥


కృష్ణవేణి ఇంకు




శ్రేష్ఠమైన ఇంకు, సరసమైన ధర

సోల్ సెల్లింగ్ ఏజంట్లు :

నేషనల్ ప్రోడక్ట్సు సిండికేట్,

292, టి.హెచ్. రోడ్, మద్రాసు–21.



## శ్రీ విజయ త్యాగరాజ సంగీతసభ

(రిజిష్టర్డు)

విశాఖపట్టణము

### *1964 సం॥ సంగీతపు పోటీలు*

పై సభవారి యాజమాన్యమున కర్నాటక సంగీతములో సువర్ణ పతకములు బహూకరించు నిమిత్తము పోటీలు 1964 సం॥ నవంబరు 20, 21, 22 తేదీలలో విశాఖపట్టణములో జరుపబడును. దరఖాస్తులకు ఆఖరు తేది నవంబరు 2. వివరములకు గౌ॥ కార్యదర్శికి వ్రాసి తెలుసుకొనవచ్చును.

**I. గాత్ర సంగీతము :** (1) 20 సం॥ మించని స్త్రీలకు మాత్రము (సంగీతము వృత్తిగా లేని వారికి మాత్రమే) (2) 25 సం॥ మించని స్త్రీ పురుషుల కెల్లరకు. (3) 30 సం॥ మించని స్త్రీ పురుషుల కెల్లరకు. (4) రాగం, తానం, పల్లవి. 30 సం॥ మించని స్త్రీ పురుషుల కెల్లరకు.

**II వీణా వాయిద్యము :** 25 సం॥ మించని స్త్రీ పురుషులకు (సంగీతము వృత్తిగా లేనివారికి మాత్రమే)

**III. ఫిడేలు వాయిద్యము :** 30 సం॥ మించని స్త్రీ పురుషుల కెల్లరకు.

గోపేటి వెంకన్న పంతులు,

గౌ॥ కార్యదర్శి,

7/126, మహారాణిపేట, విశాఖపట్నము–2.


# క్షంతవ్యాలు

నీకు అందటం లేదా ? నిన్ను చూడాలని ఉంది. వెంటనే ఒకసారి రా అమ్మా—బయ్యాయిని అడిగానని చెప్పు.

ఈశ్వరాశీర్వాదాలతో— నీ నాన్న.

రెండు నెలల క్రితం తారీకుతో ఉన్న ఉత్తరాన్ని రెండు మూడు సార్లు చదివాను.

"ఏమండి నాకు వచ్చిన ఉత్తరాలన్నీ నాకు ఇస్తున్నారా ? నేను మా నాన్నకు రాసిన ఉత్తరాలు పోస్టు చేస్తున్నారా ?—" అన్నాను చివరికి ధైర్యం చేసి.

"పాపిష్ఠిదానా.. నన్ను అనుమానిస్తున్నావా.. అవమానిస్తున్నావా ?" అంటూ విప్పిన కోట్టును గది మూలకు విసిరి వేశారు. నాకు మౌనమే శరణ్యమయింది.

"కాని కట్నం లేకుండా నిన్ను పెళ్ళి చేసుకుంటే నీకింత ఒళ్ళు కొవ్వెక్కిందా ? మీ నాన్న ఆస్తి మొత్తం నా పేరున రాస్తానన్నాడు. రాయలేదేం... ఎవరినో పెంచుకుంటాడట ? ఇంక నాకేం ఇస్తారు"

నేను మాట్లాడక పోయేసరికి మరింత రెచ్చిపోయారు.

"సునందా.. నువ్వు వెంటనే మీ వూరు వెళ్ళాలి. మీ నాన్న చేత ఆస్తి మొత్తం నాకు రాయించాలి. లేకపోతే నీకు నాకు సంబంధం లేదు—"

నాన్నగారి ఉత్తరం చూస్తూ కూర్చున్నాను.

"ఏం.. మూగనోము పట్టావా ? ఇంకో వారం రోజుల్లో మీ నాన్న ఆస్తి మొత్తం నా పేరున రిజిష్టర్ అయిపోవాలి.. లేకపోతే విడాకులు ఖాయం" అన్నారు.

నా చేతులో ఉత్తరం నలిపి పారేస్తూ

"మీ నాన్న ఇలాంటి ఉత్తరాలు పది రాశాడు. ఒక్కదానిలో కూడా ఆస్తి విషయం రాయలేదు... నువ్వు వెంటనే బయలు దేరాలి—"

"ఇప్పుడేనా ?—" అన్య మనస్కంగా అడిగాను.

"ఇప్పుడే.. అమ్మలేదా ?—"

"లేరు.. పురాణానికి వెళ్ళారు—"

"శుభం. పద.. టైమ్ అవుతోంది—"

* * *

టికెట్ కొని చేతికిచ్చి కొంత చిల్లర ఇచ్చారు. రెండు అడుగులు ఇద్దరం వేశామో లేదో —

"హల్లో.. రజా—" అంటూ ఒక వయ్యారి పలకరించడం.. మా వారు ఆమె వెంటపడి కాంటీన్ దగ్గరకు వెళ్ళారు. ఇద్దరు కలసి టీ త్రాగారు... నేను మౌనంగా అయిదు నిమిషాలు నిల్చున్నాను.

* * *

'టికెట్ ప్లీజ్—'' ఆ పిలుపుతో గత స్మృతుల నుండి తేరుకొని టికెట్ ఇచ్చాను. పంచ్ చేసి ఇచ్చేశాడు టికెట్ కలెక్టర్.

గుంటూరు స్టేషన్‌లో రైలు ఆగింది. ఆత్రుతతో రైలుదిగి రిక్షా ఎక్కాను. రిక్షా మా సందులోకి వచ్చింది. నా కుడికన్ను అదిరింది. భయపడ్డాను.

"ఇల్లెక్కడండీ" అంటున్నాడు రిక్షావాడు.....

"ప్లీడర్ రంగనాథం అన్న నల్లబోర్డు లేదూ. ఆ ఇంటి ప్రక్కన—" అంటూ ముందుకు చూశాను. నా కళ్ళ చెదిరిపోయాయి. కళ్ళు ఒకసారి నలుపుకొని చూశాను. రిక్షా ఆగింది. బోర్డు కేసి మళ్ళీ చూశాను. "డాక్టర్ బి. ఆర్. సి. పద్మ....ఎమ్.బి.బి.యస్. ఇది మా ఇల్లా.....కాదా....అన్న అనుమానంవేసింది. కానీ అది మా ఇల్లే... ఆ గోడలే... ఆ కిటికీలే..... పొగడచెట్టు, మామిడిచెట్టు, మా ఇల్లే...... గబగబా గేటు తీసుకుని లోపలికి ప్రవేశించాను.....వరండాలో నా కిష్టమైన అరుణోదయ చిత్రం .... మా సోఫాలే ..... అంతలో తలుపుతెరలు తొలగించిన వ్యక్తి వచ్చాడు. నేను వెనక్కు తగ్గాను.

"ఎవరు కావాలండీ—" అంటూ మర్యాదగా అడిగాడు....

"రిటైర్డు తహసిల్‌దార్ మధుసూధనంగారి ఇల్లు ఇదేనానాండీ" తడబడుతూ అడిగాను.

"అవునండీ..... వారి దాయాదులు మాకు అమ్మారు."

"వారిప్పుడు, ఎక్కడుంటున్నారండీ".

"క్షమించండి......వారు స్వర్గస్థులై ఇరవై రోజులయింది."

నా తలమీద పిడుగు పడినట్లయింది.

నా కాళ్ళ క్రింద భూమి తొలగిపోయింది. అంతే. అచేతనంగా నేలపై పడిపోయాను. తరువాత ఏమి జరిగింది నాకు తెలియదు.

* * *

నాకు మెళకువ వచ్చేసరికి పది నిమిషాలు పట్టిందట. తరువాత డాక్టర్ విమల చెప్పింది.

ఆమె మా ఫామిలీ డాక్టర్.

"ఏం...... సునందా ఎలా ఉంది" అని అడిగింది. నేను కాఫీ త్రాగిన తరువాత.

"నాకు బాగానే ఉంది డాక్టర్—" అన్నాను బలహీనంగా.

"దిగులుపడకమ్మా.......పెద్ద ప్రాణం.... అప్పటికీ చాలా ప్రయత్నం చేశాము—" అందామె తిరిగి.

నేను ఆవిడ కళ్ళలోకి చూశాను.

"చూడు సునందా నిన్ను ఒకటి అడుగుతాను ఏమనుకోవు కదా—" అంగీకార సూచనంగా తల వూపాను.

"నువ్వు నీ భర్త దగ్గర క్షేమంగా, ఆనందంగా ఉండవచ్చు. ఆ విషయాన్ని ఒక ఉత్తరం ముక్క రాస్తే ఏమమ్మా—" ఆమె ధోరణిలో మందలింపు ప్రతిధ్వనించింది.

"రాశాను" "అవి అందలేదు అంటావు. అవునా"

"మీరెలా అనుకున్నా ఫరవాలేదు ... నాన్నను చూడలేకపోయాను...... దురదృష్టవంతురాల్ని—"

"మీకు టెలిగ్రాం.......ఇచ్చానని మీ అత్తయ్య చెప్పింది.

"ఇంకేం చెప్పింది—" అన్నాను నిర్లిప్తంగా.

"నువ్వు సమంగా ఉత్తరాలు రాయడంలేదని మీ నాన్నని చూడడానికి రావడంలేదనీ.....మీ నాన్న ఆస్తి మొత్తం తనకే రాశాడని చెప్పింది—"

"నిజంగానా డాక్టర్—" నా పెదవులు ఒణుకుతున్నాయ్.

"మీ అత్తయ్య అమ్మిన ఇల్లే మేము కొనుక్కున్నాం. అప్పటికి మీ నాన్న ఇంకా జీవించే ఉన్నారు. హాస్పిటల్‌లో నెల రోజులు—"

డాక్టర్ మాటలు వినబడడంలేదు .... నాన్న చెప్పిన మాటలు నా చెవులలో మారుమ్రోగుతున్నాయి.

"ఇక నువ్వు హితమైన, అహితమైనా 'మీ ఆయన' నీడలో సంచరించవలసినదే.....నువ్వు ఇప్పుడు

శ్రీమతి రాజశేఖరానివి... ...నీ నివాసం....అక్కడే—''
బలహీనంగా కళ్ళు మూసుకున్నాను.

*  *  *

నాకెప్పుడు నిద్రపట్టిందో నాకు తెలియదు. వంటమనిషి నన్ను లేపుతూంటే ఉలిక్కిపడి లేచాను.

గడియారం ఏడు గంటలు కొట్టింది....

''అమ్మగారు.....అయ్యగారు వచ్చారా ?''

''రాత్రి వెళ్ళిన దగ్గరనుండి రాలేదండి—''

నా మనస్సెందుకో కీడును శంకిస్తున్నది. రాత్రి పురాణంనుంచి వచ్చేసరికి తోటమాలి వరండాలో గురకలు తీస్తున్నాడు. అయ్యగారు, అమ్మగారు.... సినిమాకు వెళ్ళారని చెప్పాడు...కాని రాలేదు......

నేను అలా ఉదాసీనంగా కొన్ని క్షణాలు కూర్చున్నాను...... రాజశేఖరం పుట్టుకలకు ఎంత బాధ పడ్డాను...చివరికి వాడ్ని దక్కించుకున్నాను. ఆయనను దూరంచేసుకున్నాను. అప్పటినుండి అతి గారాబంగా పెంచాను. నా అతి గారాబమే వాడ్ని చెడగొట్టింది. చిన్నప్పుడే దొంగతనంగా సినిమాలు చూసేవాడు... అనీతే చిన్నతనం అనుకునేదాన్ని. సిగరెట్లు త్రాగడం నేర్చాడు.....పెద్దయ్యాక నేర్చుకోక తప్పదుకదా అని వూరుకున్నాను......ఆడపిల్లలను ఏడిపిస్తున్నాడని ఫిర్యాదులు వచ్చేవి. కుర్రాడు'' అని సర్ది పుచ్చుకున్నాను. తరువాత, తరువాత తెలిసింది నా కొడుకు ఒక జూదరి. త్రాగుబోతు, వ్యభిచారి అని. అప్పుడు విలపించాను...... వాడ్ని సన్మార్గంలో పెట్టడానికి ప్రయత్నించి విఫలురాలనైపోయాను. చివరికి పెళ్ళి నిశ్చయించాను. ఒప్పుకున్నాడు. ఇంక బాగుపడతాడులే — అనుకున్నాను. కానీ కట్నం తీసుకోలేదు. తీసుకుంటే ''హరి'' అనిపిస్తాడని తెలుసు. ఇంతవరకు బాగానే ఉంది. కానీ ఈ మధ్యన వాడి ధోరణినిబట్టి చూస్తుంటే 'ఆస్తికోసం' సునందను వేధిస్తున్నట్లు కనబడుతోంది......సునందకు చెప్పాలి. కాని నా మనస్సులో ఏదో తెలియని అశాంతి. ఒక మంచి అమ్మాయి గొంతుక కోశాను..... నా ఆలోచనలకు అంతరాయం కలిగిస్తూ గడియారం పన్నెండు గంటలు కొట్టింది.

''అయ్యగారు ఆఫీసుకు రాలేదుట—'' అంటూ నేను పంపిన పనిమనిషి తిరిగి వచ్చాడు.

నా కళ్ళు తిరిగిపోతున్నాయి .... గడియారం నాలుగు గంటలు కొట్టింది..... కాని ఇద్దరూ రాలేదు.... రాత్రయింది.... తెల్లవారింది.

బలహీనంగా కళ్ళు విప్పాను.... గుమ్మానికి అంటుకొని శోకదేవతలా ఉంది సునంద. నా కళ్ళు మెరిసినాయి....

''అమ్మా... సునందా ... ఇలా రా అమ్మా ...'' అన్నాను దీనంగా ....

''నన్ను క్షమించండి.... అత్తయ్యగారు .... నన్ను క్షమించండి—'' అంటూ నా కాళ్ళపై పడింది సునంద..... ఆమె జుత్తు నిమురుతూ హీనంగా అన్నాను.... ''ఎక్కడికి వెళ్ళావమ్మా—''

''మీకు తెలియని దేముంది. అత్తయ్యగారు .... మీ అబ్బాయి మా నాన్న ఆస్తికోసం ఒత్తిడి చేశారు..... మొన్న రాత్రి బయలుదేరాను .... కాని నేను వెళ్ళేసరికి అంతా అయిపోయింది.''

''ఏమయిందమ్మా—'' అన్నాను త్వరత్వరగా—

''మా నాన్న చనిపోయారు.... మా నాన్న నన్ను ఒంటరిదాన్ని చేసి వెళ్ళిపోయారు'' అంటూ రోదిస్తూ నా ఒడిలో తలను దాచుకుంది సునంద.

''పిచ్చిపిల్లా .... మేమంతా లేమూ .... విచారించకమ్మా ....'' అంటూ కన్నీరు తుడిచాను.

''నన్ను క్షమించండి .... అత్తయ్యగారు .... క్షమించండి .... మా నాన్న ఆస్తి మొత్తం .... మా అత్తయ్య వర్ధనమ్మ పేరున రాశాడు—''

ఉలిక్కిపడ్డాను నేను.

''వాడికీ సంగతి తెలుసా ?''

''తెలియదని నేను అనుకుంటున్నాను'' అంది సునంద. నొక్కి నొక్కి పలుకుతూ,

''లేదు .... తెలుసు .... అందుకనే నా బాబు తిరిగి రాలేదు .... ఎక్కడున్నాడో .... ఛీ. ఛీ ... వెధవ మనుష్యులు .... అదేం బుద్ధి పాడుబుద్ధి... ఆస్తి మొత్తం ఆవిడ పేరున ఎందుకు రాశాడు?'' అన్నాను క్రూరంగా ఆమెకేసి చూస్తూ ....

''ఆయన ఎక్కడికి వెళ్ళారు—''

''అదే నా బాధ .... ఏం .... అఘాయిత్యం చేశాడో .... ఇదంతా నీవల్లే తల్లీ .... నీవల్లే ...., పెళ్ళిచేస్తే బాగుపడతా డనుకున్నాను .... కాని, మరింత చెడిపోయాడు— ఇక నాకు అందడు... వెళ్ళిపోయాడు .... వాడికి తెలిసే ఉంటుంది.. మీనాన్న ఆస్తి మొత్తం వర్ధనమ్మకు రాశాడని ..... అందుకే వెళ్ళిపోయాడు..... నా చిట్టిబాబు వెళ్ళిపోయాడు.... ఇంక నా కెవరు దిక్కు—''

నా కంఠస్వరం పెరిగింది. రాక్షసత్వం రంగులు మారింది.

''నన్ను క్షమించండి అత్తయ్యగారు—'' అంటూ తిరిగి నా కాళ్ళపై పడింది సునంద నిర్దాక్షిణ్యంగా ఆమెను నెట్టివేశాను.... ''నిన్నెవరూ క్షమించలేరు ... సునందా .... వాడి వినాశనానికి కారణం నువ్వు ఇప్పుడు వాడు చేసిన ప్రతి చెడ్డపనికి కారణం నువ్వు ..''

ఆయాసంతో ఆగాను. తిరిగి అన్నాను....

''వాడు తిరిగి వచ్చేవరకు నీకే ఇంటిలో హక్కులేదు—''

''అత్తయ్యా—'' అంటూ కుప్పలా కూలిపోయింది సునంద. నేను ఆమె దగ్గరకు పోదామనుకున్నాను. అంతలో ఎవరో ''అమ్మగారూ—'' అని పిలిచినట్లయింది. గబగబా వాకిట్లోకి వెళ్ళాను.

''అమ్మగారు .... నిన్నట్నించి బాబుగారు ఆఫీసుకు రాలేదు .... వారి టేబుల్‌మీద కవరు ఉంది అంటూ ఒక పెద్ద కవరు ఇచ్చాడు ఆఫీస్ జవాన్. కవరుమీద ఎడ్రెస్ ఎవరో చిన్నపిల్లలు వ్రాసినట్లుంది. కవరునిండా పోస్టాఫీసు ముద్రలు ఉన్నాయి. గబగబా కవరు చింపబోయాను.... కని కవరు చింపే ఉంది..... అంత పెద్ద కవరులో చిన్న ఉత్తరం.... వూపిరి బిగబట్టి చదవసాగాను ..,

''చిరంజీవి సునందను దీవించి వ్రాయునది. అమ్మా. నా ఉత్తరాలకు బొత్తిగా జవాబులు రాయడం లేదేం. ఎందుకు నాపై ఇంత కోపం .... ఆలోచించంగా నాకో కారణం కనిపించింది. బహుశా ఆస్తి గురించి ఏమో.... అందుకే మన ఆస్తిలో, గుంటూరులో ఇల్లు కొద్దిపాటి పొలం, మినహా. మిగతా ఆస్తి సుమారు రెండు లక్షల ఖరీదుచేసేది మీ ఆయనపేరున రాశాను. రిజిష్టర్ చేయించాను. మరీ ఏమీ రాయకపోతే వర్ధనం మనల్ని ఆడిపోసుకుంటుంది. అందుకే కొంచెం ఆమె పేరున రాశాను. ఇప్పుడు నీ మనస్సు కుదుటపడింది అనుకుంటాను .... ఆ రిజిష్టరు కాగితాలు పత్రాలు ఈ ఉత్తరంవెంట పంపుతున్నాను .... ఇవి మీకు సలక్షణంగా చేరడానికి తోటమాలి ద్వారా పోస్టు చేయిస్తున్నాను .... ఈ ఆలస్యానికి అల్లుడ్ని క్షమించమను .... త్వరగా ఒకసారి రా .... తల్లీ ,.. నిన్ను కనులారా చూసి కన్ను మూస్తాను .... వెంటనే రావలెను నీ నాన్న.

ఒక్క క్షణం నిర్ఘాంతపోయాను.

నా కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. నా కప్పుడేం చెయ్యాలో పాలుపోలేదు ... ఈపాటికి వాడు ఆస్తి మొత్తం బేరంపెట్టి ఉంటాడు.... అందుకే ఇంటికి రాలేదు.... భారంగా అడుగులు వేస్తూ లోపలికి వచ్చాను .... సునంద వంటిమీద చెయ్యి వేశాను. నా వొంటికి ఎలక్ట్రిక్ షాక్ తగిలినట్లయింది.

''సునందా, నన్ను విడిచి వెళ్ళిపోయావా ? క్షమించమ్మా .... నిన్ను అన్యాయం చేశాను ...'' అంటూ బిగ్గరగా రోదించాను.

గోడమీద దేవుని పటం క్రింద పడింది ! ★

